# టిబి రోగులకు కిట్ల పంపిణీ



టిబి రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** టిబి వ్యాధిగ్రాస్తులకు ప్రధాన మంత్రి టిబి ముక్తి భారత యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధ్వర్యంలో జరుగుతున్న న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం గత 6 నెలల నుంచి నెలకు 200 మందికి టిబి రోగులకు అందిస్తున్నారు. బుధవారం సిద్దిపేట అసెంబ్లీ పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న పేషెంట్‌లకు బలవర్థమైన అహారం అందించాలని ఉద్దేశ్యంతో టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలన చేయాలని అరోగ్య తెలంగాణ సాకారం చేసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాంలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి బాలరాజు, డిఎంఅండ్‌హెచ్‌ఓ కాశీనాథ్, జిల్లా టిబి నియంత్రన అధికారి అజీమ్, మంత్రి క్యాంపు అఫీస్ పీఎ రాము, టిపి సూపర్‌వైజర్ రాజు, రఘుపతి, అబ్దుల్‌వలి, శివకుమార్ తదితరులు

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# ఒక్కో సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం : ఏసిపి

**వర్గల్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** ఒక్కో సిసి కెమెరా వంద మంది పోలీసు సిబ్బందితో సమానమని గజ్వేల్ ఎసిపి రమేష్ తెలిపారు. బుధవారం వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లి గ్రామంలో రాశి సీడ్ పరిశ్రమ సహకారంతో ఏర్పా టుచేసిన సిసి కెమెరాలను గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్నేహభావంతో ముందుకు సాగాలని, గొడవలుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. సిసి కెమెరాల వల్ల గ్రామాల్లో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే తెలిసిపోతుందన్నారు. గ్రామాల్లో క్రైం కూడా తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పిడి సునీత, ఎంపిటిసి వెంకటేష్‌గౌడ్, ఉపసర్పంచ్ కనకరాజు, పరిశ్రమ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సిసి కెమెరాల ఫుటేజీ గదిని ప్రారంభిస్తున్న ఏసిపి రమేష్



రంజోల్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలం దృశ్యం

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గ్రామంలోని 111 సర్వే నంబర్‌లో గల డైమండ్ హోటల్ పక్కలోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించుకునేందుకు సిద్దమయ్యారని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు. కబ్జాకు గురవుతున్న స్థలం పక్క రోడ్డు నుంచి ఎస్సీ, లింగాయత్, క్రైస్తవుల స్మశాన వాటికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేస్తుండటంతో స్మశాన వాటికలను పోయే దారి లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రంలో లీకేజీల కుట్ర బండి సంజయ్‌దే

-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో లీకేజీల కుట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌దే అని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర రాష్ట్రాల్లో విద్వేషాల మంటలు రెచ్చగొడుతూ కొలువులు, పదవులు వదిలేయండి అని యువతకు విద్యార్థులకు బిజెపి కోసం పని చేయండి అన్నప్పుడే అనుమానాలు తలెత్తాయని అన్నారు. ఈరోజు తెలంగాణలో పేపర్ లీకేజీ వ్యవహారంలో అనుమానాలతో ఆధారాలతో బయటపడుతున్నాయని, నైతిక బాధ్యత బిజెపి పార్టీదే అన్నారు. బిజెపి పార్టీ సిఎం కెసిఆర్‌ను ఎదుర్కోలేక ఇంతటి నీచానికి దిగజారిందన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు ఫలించకపోవడంతో తెలంగాణ బిడ్డల భవిష్యత్తును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ విషయంలో కూడా కాషాయ కండువా కప్పుకున్న వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి ఆ పార్టీకి సంబంధించిన వారే అని, పక్కా పథకం ప్రకారం టెన్త్ తెలుగు, హిందీ ప్రశ్నపత్రాల వ్యాప్తిచేసి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు రాజకీయ కుతంత్రాలు చేశారన్నారు. ఇలాంటి నీచమైన బిజెపి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. రాజకీయ దాహం కోసం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం దారుణమన్నారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు బిజెపి నేతలు బండి సంజయ్ లాంటి వాళ్ళు ప్రయత్నిస్తున్నారన్నారు. 10వ తరగతి ప్రశ్నపత్రం వాట్సాప్‌లో పెట్టిన ప్రశాంత్‌ది బిజెపి సోషల్‌మీడియా విభాగంలో కీలక పాత్ర అన్నారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీకి సిఎం కెసిఆర్‌కు వస్తున్న ప్రజాధరణ చూసి కేంద్రంలో నరేంద్ర మోడి సర్కార్, రాష్ట్రంలో బిజెపి నేతలు బండి సంజయ్ లాంటి వారి వెన్నులో వనుకు పుట్టిందన్నారు. బిజెపి నేతలు చేస్తున్న చిల్లర పనులకు తెలంగాణ సమాజం ఊరుకోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులుండవని హెచ్చరించారు.

## పాపన్నపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకుల దృశ్యం

**పాపన్నపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో బిజెపి నాయకులు తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్ష పత్రాల లీకేజిని వ్యవహారాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వార బహిర్గతం చేయనున్న బండి సంజయ్‌ను ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బండి సంజయ్‌ను అరెస్టు చేయడం తగదని నాయకులు హెచ్చరించారు. పేపరు లీకేజిలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాత్ర ఉందని ఆరోపించారు. పోలీసులు బేషరతుగా బండి సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు ఆకుల సుధాకర్, నారాయణ, శ్రీరామ్, నరేష్ కుమార్, సుంకరి కిష్టయ్య, వడ్ల బిక్షపతి, నీరుడి సాయిలు, చంద్రయ్య, గౌస్ పాష, ప్రకాష్ నాయక్, దుర్గయ్య, మోహన్‌రావుఉ, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, జగదీష్, శ్రావణ్, యుగంధర్, ఏసు, అరుణ్, సుధాకర్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మ్యాడం బాలక్రిష్ణ అరెస్టు సరికాదు

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పిసిసి నేత మ్యాడం బాలక్రిష్ణను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంత్రి హరిష్ రావు పర్యటన నేపథ్యంలో మెదక్ పిసిసి ప్రతినిధి మ్యాడం బాలక్రిష్ణను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం కేసీఆర్ నియంత పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రశ్నించే ప్రజా గోంతుకలను నోక్కడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ స్ఫూర్తి

## జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ ఘనంగా జయంతి వేడుకులు



డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నిరుపేద అణగారిన వర్గాల కుటుంబంలో పుట్టి అనేక కష్టాలను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి తనకు అప్పగించిన శాఖలన్నింటిని సమర్థవంతంగా నిర్వహించి జీవితాంతం దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలను బిజెఆర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెఆర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత, దళిత, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్యాన్ని సాధించి ఉత్తమ పాలనకు బాటలు వేసిన మహనీయుల స్ఫూర్తిని అన్ని తరాలకు ఆదర్శనీయమన్నారు. మహనీయుల స్ఫూర్తితో పేదరిక నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ దేశానికి సమాజానికి మంచి సేవ చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సభలో తన దృష్టికి తెచిన సమస్యలను మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. సీపీ శ్వేత మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించి దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ నిర్వహించారని తెలిపారు. మహనీయుల అశయాలను అందరం కొనసాగించాలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కౌన్సిలర్లు నాయిని చంద్రం, నాయకం లక్ష్మణ్, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, డిపిఆర్‌ఓ రవికుమార్, టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, దళిత, ప్రజాసంఘాల నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, చంద్లాపురం కనకయ్య, బయ్యారం ఇస్తారి, రవీందర్, వెంకటేశం, రామస్వామి, బాబు, చంద్రబాను, ప్రసాద్, శివయ్య, అంజయ్య, శంకర్, లక్ష్మణ్, శ్రీహరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అలుపెరుగని పోరాట యోధుడు జగ్జీవన్‌రామ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం సాగించిన స్వాతంత్ర్య సమర యోధుడు మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి డా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం జిల్లాలోని ఊరురా, పట్టణాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన జన్మదిన వేడుకలను అధికారులు అధికారికంగా నిర్వహించి అయన చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశా ంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మం జులరాజనర్సు, దళిత, ప్రజాసంఘాల నాయకులు బిజెఆర్ చౌరస్తాలోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.

### మున్సిపల్ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, కమీషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్, సీపీ, మున్సిపల్ చైర్మన్ తదితరులు

# తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం

## మంత్రి తన్నీరు హరీష్‌రావు

**మెదక్ రూరల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే చిన్నశంకరంపేట మండలం టి. మాందాపూర్ గ్రామానికి చెందిన మంది లబ్ధిదారులకు ధరణి పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం భవన నిర్మాణానికి నాలుగు గుంటల స్థలం పత్రాలను అందజేశారు. అదేవిధంగా బ్రాహ్మణ సంఘానికి 30 గుంటల స్థల పత్రాలను అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కోటి 50 లక్షలతో నూతనంగా నిర్మించిన రేడియాలజీ హబ్‌ను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి రోగులను పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ నూతన డైట్ ప్లాన్ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రేడియాలజి హబ్ ద్వారా 2డీ-ఎకో, అల్ట్రాసౌండ్, ఈసీజీ, మమోగ్రామ్, ఎక్స్‌రే తదితర పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహిస్తారని, వీటన్నింటినీ ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ఎన్ని మార్కులు వేస్తారని రోగులను ప్రశ్నించగా రోగులు నూటికి నూరు మార్కులు వేస్తామని తెలపడంతో మంత్రి హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్, ఎస్పీ భవనాల నిర్మాణ పనులను మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. ఇంజనీరింగ్, ఏజెన్సీ అధికారులతో జరుగుతున్న పనుల గురించి ఆయన వాకబు చేశారు. ఇంజనీరింగ్, ఏజెన్సీ అధికారులతో సమావేశమయ్యారు. కలెక్టరేట్ భవన నిర్మాణం ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, ప్రగతిలో ఉన్న ప్రహారీ గోడ, సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. 33 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న కలెక్టర్ ఆవరణలో చక్కటి పచ్చటి వాతావరనం కనిపించేలా మొక్కలు నాటాలని సూచించారు. అలాగే జిల్లా పోలీస్ భవనంలో సివిల్ పనులు పూర్తయ్యాయి కాబట్టి, ఇతర పనులను తొందరగా పూర్తి చేసి, మే 20వ తేదీ వరకు రెండు కార్యాలయాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణ అధికారులతో మాట్లాడుతూ ఎస్సీ స్పెషల్ డెవెలప్‌మెంట్ పండ్ క్రింద మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా నుండి దాయర వరకు 2 కిలోమీటర్ల దహదారి నిర్మాణానికి 7 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, ఈ పనులకు టెండర్లు పిలవాలని సూచించారు. కలెక్టర్, ఎమ్మెల్యే, ఇంజనీరింగ్ అధికారులు సమావేశమై టెండర్లు ఫైనల్ చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి పంచాయితీ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొని అవార్డులను అందజేశారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, డీఎంహెచ్‌వో చందు నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, డీఆర్డీవో శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు, భారాస నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో రేడియాలజీ హబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర ఛీఫ్ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

# బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/కోహేడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** టెన్త్ క్లాస్ పేపర్ లీకే జీలో ప్రధాన సూత్రదారి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌నేనని అరోపిస్తూ జిల్లా బిఆర్ఎస్‌వి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అవరణలో అయన దిష్టి బొమ్మకు చెప్పులు వేసి ఊరేగించారు. అనంతరం అయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర నర్సిం గ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ మా ట్లాడుతూ రాష్ట్రంలో పరీక్షా పత్రాల లీకేజీ దొంగల ముఠాకు నాయకుడే బండి సంజయ్ అని ఆరోపించారు. దేశంలో లీకేజీలలో బిజెపిని మంచిన పార్టీ లేదన్నారు. తెలంగాణ యు వత బతుకులతో చెలగాటం అడితే చూస్తూ ఉరుకోమన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి, యువత బిజెపి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతు న్న బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆ ర్ఎస్, బిఆర్ఎస్‌వి నాయకులు నిమ్మ రజినీకాంత్‌రెడ్డి, కనకరాజు, గరిపల్లి మహిపా ల్‌గౌడ్, బెల్లంకొండ వెంకట్, గుజ్జ రాజు, కోడేల నరేష్ యాదవ్, రమేష్, దొడ్ల అరవిందర్‌రెడ్డి, కరోల్ల సతీష్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బిజెపి పట్టణశాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వీర సావర్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని పార్టీ శ్రేణులు మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశం, శ్రీనివాస్, యాదగిరి, వెంకట్, సత్యనారాయణ, కృష్ణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట అభివృద్ధికి రూ.50 కోట్లు ఇవ్వండి

## మంత్రి హరీష్‌రావుకు మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ వినతిపత్రం



సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో ప్రస్తుతం ఉన్న రోడ్లు, మురికికాలువలు పూర్తిగా పాడైపోయాయని వాటి స్థానంలో నూతనంగా సీసీ రోడ్లు ఏర్పాటు చేసేందుకు, మురికి కాలువలు నిర్మాణం చేయడానికి సుమారు రూ.50 కోట్లు నిధులు మంజూరు చేయాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ మంత్రి హరీష్‌రావుకు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషాకు వినతి పత్రం అందజేసారు. అలాగే రామాయంపేట ప్రజల చిరకాల కోరికగా ఉన్న రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేయాలని, పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేనందున నూతనంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఆద్యా హోటల్ బైపాస్‌రోడ్డు నుండి దామర్‌చెర్వు రోడ్డువరకు డివైడర్‌తో కూడిన సెంట్రల్ మీడియన్ బట్టర్‌ప్లై లైట్లు ఏర్పాటు చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని మెదక్ రోడ్డు బాలాజీ ఫంక్షన్ హాల్‌నుండి దౌల్తాబాద్ రోడ్డు వరకు డివైడర్‌తో కూడిన సెంట్రల్ మీడియన్ బట్టర్‌ప్లై లైట్లు ఏర్పాటు చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో 840 మంది డబుల్‌బెడ్‌రూమ్ లబ్దిదారులు ఉండగా కేవలం 304 ఇండ్లు మాత్రమే మంజూరు అయ్యాయని ఇంకో 200 మంది లబ్దిదారులకు ఇండ్లు నిర్మించి, మిగతా వారికి రూ.3 లక్షల స్కీంను మంజూరు చేయాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న తహశీల్దార్ కార్యాలయాన్ని తొలగించి నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టడానికి నిధులు సరిపోక మధ్యలోనే ఆపివేశారని ఇట్టి నిర్మాణం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటుగా పట్టణంలో వెటర్నరీ ఆసుపత్రి, ఆయుర్వేద ఆసుపత్రి, శిథిలా వస్థలో ఉన్నాయని, ఆయుర్వేద ఆసుపత్రిలో డాక్టర్లు ఎవరూ లేరని రెండింటికి పక్కాభవ నాలు ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, చిన్న వర్షం కానీ, గాలి దుమారం వచ్చినా విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయని 60 సంవత్సరాల నాటి కండక్టర్ వైర్, స్తంబాలు ఉండడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నా యని, ప్రభుత్వ దవాఖాన 5కోట్ల రూపాయల వ్యయంతో, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశారని, జాతీయ రహదారిపై ఉండడం వలన యాక్సిడెంట్‌లు అయి,అత్యవసర కేసులు వస్తున్నాయని, అయితే ఉన్న డాక్టర్లు సరిపోవడం లేదని, దీని వల్ల రోగులు, క్షతగాత్రులు హైదరాబాద్‌కు వెళ్లవలసి వస్తుందని తెలిపారు. వెంటనే ఆసుపత్రిలో సర్జన్, గర్భినీలను చూడడానికి, డెలివరీలు చేయడానికి డిజీవో, అనాస్థిషియా సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించి పై సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ కోరారు.

# పెద్దచింతకుంట సర్పంచ్‌కు అవార్డు



అవార్డు ను అందుకుంటున్న శివకుమార్ తదితరులు

**నర్సాపూర్, ఏప్రిల్ 5.ప్రభాతవార్త:** పెద్ద చింతకుంట గ్రామ పంచాయతీకి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార్‌లో బాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ కు బుధవారం మెదక్ లో రాష్ట్ర మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్దచింతకుంట గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపించి అభివృద్ధి చేసినందుకుగానూ పేదరిక నిర్మూళన అనే అంశంపై ఈ గ్రామ పంచాయతీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ పురస్కారాన్ని ఎంపిక కావడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్ ను ఉప సర్పంచ్ కదారి నగరాజు లనుహంత్రి హరీష్‌రావు అభినందించి శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండెశివకుమార్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీకి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేలు సిహెచ్ మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ ఎంపిపి వెంకట నర్సింగరావు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, సర్పంచ్ గుండెశివ కుమార్, ఉప సర్పంచ్ కదారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్ష పత్రాల లీకేజీలో బిజెపి నాయకుల హస్తం ఉంది: ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా 10వ తరగతి పరీక్ష పత్రాలు లీక్ అయిన సంఘటనలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుల హస్తం ఉందని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపిం చారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం బిజెపి నాయకులు పరీక్ష పత్రాలను తమ పార్టీ కార్యకర్తల ద్వారా కేంద్రం బయటకు వచ్చేలా కుట్రలు పన్నారన్నారు. బిజెపి నాయకులు విద్యార్థులు జీవితాలతో ఆటలాడుకోవడం సరికాదని హెచ్చరించారు. పరీక్ష పత్రాల లీకేజి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చార్యలు తీసుకుంటుందన్నారు. ఏ1గా ఉన్న పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఎంపి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయ కులు విజయ మోహన్‌రెడ్డి, మంకాల్ సుభాష్, జి గుండప్ప, సయ్యద్ మోహియోద్దిన్, సంజీవరెడ్డి, వైద్యనాథ్, నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం



సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నేతలు

## సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**నర్సాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తు బుధవారం నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, కౌన్సిలర్‌లు సురేశ్, బుచ్చేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు రమేశ్‌యాదవ్, బాల్‌రెడ్డి, బాల్‌రాజు,రాంరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**-బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**



పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులకు బీజేపీ నాయకులు భయపడరని బీజేపీ మండలఅధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు రాస్తారోకో తెలుపుదామని బయలుదేరితే కనీసం నిరసన వ్యక్తం చేయకుండా పోలీసులు అక్రమంగా ఎక్కడికక్కడు బీజేపీ శ్రేణులను అడ్డుకని అరెస్టు చేయడం కేసీఆర్‌లోని భయాన్ని తెలుపుతుండ న్నారు. న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం లేని బీఆర్‌ఎస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ, మండల ప్రధాన కార్యదర్శి మంగలి కృష్ణ, బీజేపీ నాయకులు రాజ్‌కుమార్, అనిల్, సాయిలు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...



రాష్ట్ర ప్రభుత్వ దిష్ట బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మెదక్ పట్టణం లోని రాందాస్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీని వాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో పూర్తిగా విఫల మైందని, టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ, పదవ తరగతి పరీక్ష ప్రశ్నా పత్రాల లీకేజీ దీనికి నిదర్శనమన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ కేవలం లీకేజీ, ప్యాకేజీల పై మాత్రమే దృష్టి పెట్టిందని, రాష్ట్ర ప్రజల రక్తమాంసాలను పిండుతూ దోచుకున్న డబ్బులను బీఆర్‌ఎస్‌ను దేశ వ్యాప్తంగా విస్తరించడానికి ఖర్చు చేస్తున్నారన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మహిళా మోరానచ అధ్యక్షురాలు బెండె వీణ, సీనియర్ నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్, ఓబీసీ మోర్చా బక్కవారి శివ, మెదక్ మండల అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, పట్టణ, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల అంజన్నకు సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు



సునితా లక్ష్మారెడ్డిని కలిసిన జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకటి సునీతాలక్ష్మారెడ్డి బుధవారం శివ్వంపేట మండలం లోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో హోమంతో పాటు పూజలు నిర్వ హించి అంజన్న ఆశీస్సులు పొందారు. శ్రీసీతా రామచంద్ర స్వామి ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. సునీతాలక్ష్మారెడ్డికి ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు, సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివశంకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు వీరేశం, మండల బీసీ సెల్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, గొల్ల శ్రీశైలంయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, మర్రి సత్తిరెడ్డి, పానగారి వెంకటేశం, సర్పంచులు బాబురావు, తలారి శివులు, పత్రాల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులకు సునితా లక్ష్మారెడ్డి హెల్త్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతీ వేడులను చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంతో పాటు మిర్జాపల్లి, జంగరాయ్, గజగట్లపల్లి తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.



జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచి



రామాయంపేటలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి హరాష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్సీ మల్లేశం



మెదక్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్నదృశ్యం



కొల్చారంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుంకరి కృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నుండి ఉన్నత చదువులు చదివి వచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. 50 సంవత్సరాల పాటు పార్లమెంటేరియన్‌గా, 30 ఏళ్ల పాటు కేంద్రమంత్రి వర్గం లో రైల్వే, రక్షణ, వ్యవసాయ తదితర ఎన్నో ఉన్నత శాఖలు సమర్థవంతంగా నిర్వహించిన వ్యక్తి అని, మొదటి దళిత ఉప ప్రధానిగా చేసి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదక వర్గ సభ్యులు వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, తాళ్ల శ్రీనివాస్, సంతోష్‌కుమార్, శిరిగె చంద్రశేఖర్, సంగమేశ్వర్, సాయిలు, యాదవరెడ్డి, మార్గం సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం రామాయంపేట పట్టణంలోని నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి మంత్రితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పిం చారు. డబుల్‌బెడ్‌రూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నేరుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్దకు చేరుకొని ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మంత్రి,ఎమ్మెల్యే, కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి డబుల్‌బెడ్‌రూమ్‌ల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పంచాయత్‌రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ జానకిరామ్, మిషన్ భగీరథ ఈఈ కమాలాకర్, ఆర్‌డిఓ సాయిరామ్, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, మం డల పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, తహాశీల్దార్ మన్నన్, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, చంద్రపు శోభకొండల్‌రెడ్డి, దేమె యాదగిరి, మల్యాల కవిత కిషన్, దేవుని జయ రాజు, చింతల రాధాభవాని యాదగిరి, చిలుక గంగాధర్, సరాఫ్ సౌభాగ్య శ్యామ్, పార్టీ సీనియర్ నాయకుడు పుట్టి యాదగిరి తో పాటు ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

**మహనీయుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి..**

**శివ్వంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దేశం కోసం ఎన్నో రకాలుగా పోరాటాలు చేసిన మహ నీయుల త్యాగాలు ఎప్పటికి మరువలేనివని ఎంపీపీ అధ్య క్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ తన పరిపాల దక్షతతో అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణు గోపాల్‌రెడ్డి, సర్పంచులు బాలమణి నరేందర్, చెన్నానా యక్, ఫణి శశాంక్‌శర్మ, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశ రథ, లక్ష్మీకుమార్, గుగులోత్ గోవింద్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దళితుల సంక్షేమం కోసం, అణగారిన వర్గాలను అభి వృద్ధి పథంలోకి తీసుకురావడానికి కృషి చేసిన మహో న్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంఎస్ఎఫ్ టీఎస్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో మెదక్-జోగిపేట ప్రధాన రహదారి ప్రక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పుర్ర మహేష్ మాట్లాడుతూ బడుగు వర్గాల నుండి ఉన్నత చదువులు చదివి వచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. కార్య క్రమంలో గడ్డం నరేష్, శ్రీకాంత్, జాన్, గిరి,సన్నీ, వార్డు సభ్యులు రాజు, టీఎమ్మార్పీఎస్ కార్యదర్శి కృష్ణ, నాగయ్య, కారోబార్ విఠల్, తుడుం ప్రవీణ్, గంగ రాములు, కుమార్, ప్రతాప్, శ్రీకాంత్, నందు, నిఖిల్ పాల్గొన్నారు.

**కొంగోడ్‌లో...**

కొల్చారం మండలం కొంగోడ్ గ్రామ పంచాయతీ కార్యా లయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, ఉప స్పంచి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో...**

మండలకేంద్రమైన కొల్చారంలో మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్ విఠల్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ రాకేష్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ కిషోర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



నర్సాపూర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి తదితరులు

**జగ్జీవన్ రామ్ సేవలు మరువ లేనివి**

**నర్సాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్‌లో ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్‌పి కోఆప్షన్‌సభ్యులు మన్సూర్, ఎంపిపి వెంకటనర్సింగరావు, ఉన్నారు. అదే విధంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచి రాజిరెడ్డి

## హనుమాన్ శోభా యాత్ర

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్క రించుకొని చిన్నశంకరంపేట పట్టణంలో హనుమాన్ శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను పట్టణ కేంద్రంలోని పుర విధుల గుండా హనుమాన్ విగ్రహాన్ని ఊరెగించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాజిరెడ్డి, భాజాపా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పోగుల రాజు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయ కులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అందరూ కలిసి పనిచేయాలి : బాలక్రిష్ణ



శివకుమార్ స్వగృహంలో మాట్లాడుతున్న టిపిసిసి ప్రతినిధి బాలక్రిష్ణ

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేస్తేనే రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ అన్నారు. రెండు రోజుల క్రితం మండల పరిధి చందంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామచేయగా, విషయం తెలుసుకుని బుధవారం శివకుమార్ నివాసంలో ఆయనను కలిసి మాట్లాడారు. పార్టీలోని మండల స్థాయి ముఖ్య నాయకుడు తనపై, నా గ్రామంలో చెడుగా ప్రచారం చేయడంతోనే మనస్థాపానికి లోనై పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేశానని ఆయన వారికి వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీలోని వ్యక్తులు అందరూ సమానమే అని శివకుమార్‌కు నచ్చచెప్పారు. దీంతో ఈ సమస్య పరిష్కారం అయినట్లు మ్యాడం బాలక్రిష్ణ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రభాత్‌రావు, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, గోవర్ధన్, స్వామి, గోపాల్‌రెడ్డి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

**కొండపాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నమని బిజెపి ఉమ్మడి మండలాల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుపల్లిలో రాజీవ్ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి మాట్లాడారు. పరీక్ష పేపర్లను బిఆర్‌ఎస్ ప్రభుత్వమే లీక్ చేస్తు ప్రతిపక్షాల నాయకులను అరెస్ట్ చేయడం దారునమన్నారు. అర్ధరాత్రి బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి రాష్ట్రం అంత తిప్పడం ఎమిటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆటలాడుతుందని మండి పడ్డారు. పేపర్ లీకెజీలకు నైతిక బాధ్యత వహిస్తు విద్యా శాఖ మంత్రి సభితా ఇంద్రారెడ్డి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ పార్టీని బొందపెట్టె రోజులు దగ్గర పడ్డయన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌరారం కృష్ణ, పొచమైన స్వామి, నీల సత్యం, దాసరి స్వామి, దొంతి సత్తయ్య, సింగారం క్రిష్ణ, తుడుం కిషన్, రాచకొండ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు



బాలవికాస కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## చౌదర్‌పల్లిలో బాలవికాస ప్లాంటు ప్రారంభం

**దుబ్బాక, ఏప్రిల్ 5, ప్రభాతవాత్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలో బుధవారం చౌదర్‌పల్లిలో సోపార్ కెనడా, సిఎస్ఆర్ ప్రాజెక్ట్, బాలవికాస సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంటును ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ తో కలిసి ప్రారంభిం చారు. బాలవికాస సంస్థ, సర్పంచ్ కుమార్, గ్రామస్తుల సహకారంతో రూ.5 కే 20 లీటర్ల శుద్ధజలాన్ని ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. బాలవికాస సీనియర్ మేనేజర్ కె.ప్రతాపరెడ్డి,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వై.బాలమోహన్‌రెడ్డి,కోఆర్డినేటర్ ఎస్.విమల్,ఉప సర్పంచ్ అచ్చంగారి అరుణ ఇస్తారి,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్చంగారి రాజు, సిప హైమవతి, మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు బాలమణి, వెంకటస్వామి, పర్శయ్య, పంచాయతీ సెక్రెటరీ సిహెచ్.కిషన్ పలువురున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన పల్ల బాల్ రాజు కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం రూ.5వేలు,సర్పంచ్ భాస్కర్ రూ.4వేలు, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి రూ.3వేలు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ రూ.3 వేలు మృతుని కుటుంబానికి అందజేశారు. వీరితో పాటు నాయకులు స్వామి, రాజు, హరిశంకర్, బిక్షపతి, గోవర్ధన్, కృష్ణ, రాంచంద్రం ఉన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

**కొండపాక, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి, ఎంపిడిఒ కార్యాలయంలో చిత్రపటానికి బుధవారం డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగల్ల సుగుణ, ఎంపిడిఒ రాంరెడ్డి, సర్పంచ్ చిట్టి మాధురి, మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, ఉప సర్పంచ్ అరె భాస్కర్, ఎంపి టిసిలు గురజాడ బాలాజీ, పత్తి అంజనేయులు,నాయకులు, అరుట్ల కనకయ్య, మంచాల కనకరాములు, కొమ్ము నర్సింలు, అనందం, కనకయ్య, సురేందర్, సర్పంచ్ శ్రీనివాస్, కొడెల మల్లేశం, శ్రీనివాస్, ర్యాగల్ల దుర్గయ్య, అదేవిధంగా లకుడారంలో, ఖమ్మంపల్లిలో ఎంపిటిసి యాదగిరి నివాళు అంకి రెడ్డిపల్లిలో సర్పంచ్ బడెకోల్ లావణ్య నర్సింలు ఆధ్వర్యంలో, కుకునూరు పల్లి, దర్గాలో ఆయన చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, ఉపా ధ్యక్షుడు ఎర్పుల మల్లేశం, మంద కొమురయ్య, వడ్డకొండ రవీందర్, కుంచం రవి, ఐలయ్య తదితరులు పాల్గొని పూలమాలలువేసి నివాళులర్పించారు.

**జగదేవ్‌పూర్‌లో...**

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి బాలేషంగౌడ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలేషంగౌడ్ మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ అని, భారతావనిలో చెరగని ముద్ర వేసుకున్న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని కొనియా డారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాలేషం గౌడ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బింగి మల్లేశం, జగదేవ్‌పూర్ ఈఓ హరిప్రసాద్, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు గుబ్బ శ్రీనివాస్‌రావు, గాల్‌రెడ్డి, వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, మచ్చ గణేష్, సిబ్బంది మర్రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మ్యాడం బాలకృష్ణను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తున్న పోలీసులు

## మీరు పర్యటిస్తే మేము అరెస్ట్ అవ్వాలా?

**టిపిసిసి ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** సిద్ధిపేట దొరలు మెదక్‌లో పర్యటిస్తే ఇక్కడి నేతలు, ప్రజలు పోలీస్ స్టేషన్లలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు రామాయంపేట పర్యటనను పురస్కరించుకొని మెదక్ కాంగ్రెస్ నేత బాలకృష్ణను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు పర్యటనకు వస్తున్నారో లేదా మెదక్ ప్రజలపై దండయాత్రకు వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన రామాయంపేట నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష గొంతు వినిపిస్తున్న తనపై కుట్రపూరితంగా మంత్రి హరీష్‌రావు ఇలా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. రామాయంపేటలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. టీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు, నేతలకు అర్హత లేకుండా రెండు పడక గదుల గృహాలను కేటాయించారని ఆయన పేర్కొన్నారు.

## నేడు శ్రీహనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**నర్సాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హనుమాన్ విజయోత్సవ ర్యాలీని పురస్కరించుకొని గురువారం నర్సాపూర్ హిందూ వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ భారీఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ర్యాలీ నర్సాపూర్ రాయరావు చెరువు సమీపంలోనున్న హనుమాన్ ఆలయం వద్ద శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభమవుతుంది. ర్యాలీ ప్రారంభమై పెద్దచింతకుంట శివారులో నున్న జలహనుమాన్ ఆలయం వరకు సాగుతుందని తెలిపారు. జలహనుమాన్ ఆలయంలో జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, చందన లేపనం వంటి పూజలు జరుపనున్నట్లు వారు తెలిపారు.అనంతరం మధ్యాహ్నం అన్నదాతులు సంగారెడ్డికి చెందిన రాజెందర్ గాయిత్రి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జలహనుమాన్ ఆలయంలో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించాలని జలహనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల పరిధి ధర్పల్లి గ్రామానికి చెందిన బాలయ్య కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధప డుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మైనంపల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మైనంపల్లి రోహిత్ రూ.5వేలను పంపగా సర్పంచి సిద్దిరాంరెడ్డి బాధిత కుటుంబసభ్యులకు అందించారు. ప్రజాప్రతినిధులు గ్రామస్థులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా వారి పిల్లల పేరిట రూ.25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని హామి ఇచ్చినట్లు సర్పంచి తెలిపారు. నాయకులు అంజాగౌడ్, శ్రీనివాస్, గణేష్, జావిద్ తదితరులున్నారు.

## బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బండి సంజయ్ అరెస్టు అప్ర జాస్వామికం అని భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా పోగుల రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్ట బొమ్మను దహనంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారాస నాయ కులే పది పరీక్ష పత్రాలను, టీఎస్పీఎస్సీ పత్రాలను లీకేజి చేసి భాజాపా నాయకులపై నిందలను మోపుతున్నారన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో భారాసకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు సురేష్‌గౌడ్, మంజుల పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భాజాపా మండల అధ్యక్షుడు రాజు

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న

## బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కోహెడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్‌కి ఎలాంటి నోటీసులు జారీచేయకుండా కరీంనగర్‌లోని నివాసంలో అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సయ్యగౌడ్, రజినీకాంత్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్, సంపత్, రాజు, సాగర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, సురేష్, రమణారెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

టెన్త్ పేపర్ లీకేజీలపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి స్కూల్ ఆఫ్ సెకండరీ బోర్డు వద్ద నిరసన వ్యక్తం చేస్తుండగా ఆయనను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్ తరలించడంపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేతలు దూలం శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, శంకర్, ప్రశాంత్‌గౌడ్, సాయి, స్వామి, సుధాకర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్



బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కోహెడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** విద్యార్థుల జీవితాలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆడుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల మహేందర్, మాజీ జడ్పీటిసి లక్ష్మణ్, నాయకులు తిప్పారపు నాగరాజు, ఎల్లయ్య, లింగారెడ్డి, జాలిగం శంకర్, వెల్పుల శంకర్‌లు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కోహెడలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి వారు మాట్లాడారు. పథకం ప్రకారమే కెసిఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు బిజెపి రాజకీయం చేస్తుందన్నారు. పదో తరగతి విద్యార్థుల ప్రశ్నాపత్రం లీకేజీలో బండి సంజయ్ పాత్ర ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, కార్తీక్, వెంకటస్వామి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, సుధాకర్, రాజిరెడ్డి, కుమారస్వామి, లక్ష్మీనారాయణ, జైపాల్ రెడ్డి, లింగాచారి రామచంద్రం, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీలో బిజెపి కుట్ర



మాట్లాడుతున్న టిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుశరామ్

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి, పదవ తరగతి వార్షిక పరీక్ష పత్రాల లీకేజీలో బిజెపి కుట్ర ఉందని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరుశరాములు అన్నారు. బుధవారం లీకేజీలను నిరసిస్తూ బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు గందె చిరంజీవి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పర్షరాములు మాట్లాడుతూ పేపర్ లీకేజీలకు కారణమైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పి ఎంపి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్‌అధ్యక్షుడు కామిరెడ్డి క్రాంతి, సోషల్ మీడియా అధ్యక్షుడు రమేష్‌నాయక్, అరుణ్‌కుమార్, విజయ్ భాస్కర్, బొజ్జ హరీష్, మ్యాకల వికాస్, నవీన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నాగ రాజు, కనగండ్ల అజయ్, బత్తుల జగ్జీవన్‌రామ్, చంటి, కిట్టు, అశ్రఫ్‌తో పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**-ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సావుల ఆదిత్య**



ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ఎబివిపి నాయకులు

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సితో పాటు పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీకి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. బుధవారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పేపర్ లీకేజీలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నగర ఉపకార్యదర్శులు కంసాని రాకేష్, చరణ్, పర్శరాం, రవిందర్, మనితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### వివాహానికి పుస్తెలు, మెట్టెల అందజేత

**మర్కుక్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్, మంజుల కుమారుడు, కోడలు శివకుమార్, పూజితల వివాహానికి బుధవారం ఎంపిపి పాండు గౌడ్, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్‌లు పుస్తెమెట్టెలను వేర్వేరుగా అందజేసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొట్టాల మహేష్, నరేందర్‌రెడ్డి, అమృత్‌రెడ్డి, చెక్కలి రాములు, గణేష్, చాకలి నర్సింలు, ఎల్లం రమేష్ పాల్గొన్నారు.

## 14 నుంచి ఇంటి ఇంటికి సిపిఐ

**జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** బిజెపి కో హఠావో..దేశ్ కో బచావ్ పేరుతో తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో ఇంటి ఇంటికి సిపిఐ పల్లె పల్లెకు సిపిఐ పేరుతో యాత్ర ఈనెల 14 నుంచి మే 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో బుధవారం యాత్రను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ చేపట్టే యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశ సంపదను పెత్తందారులకు అప్పనంగా అప్పగిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేయడమే కేంద్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. అధిక ధరలను పెంచుతూ పేదలపై భారం మోపడమే కాకుండా కార్మిక హక్కులను పూర్తిగా కాలరాస్తున్నారని వాపోయారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం సీపీఐ బిజెపికో హఠావో దేశ్ కో బచావ్ పేరుతో పల్లె పల్లెకు, ఇంటి ఇంటికి సీపీఐ పేరుతో యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిష్టపురం లక్ష్మణ్, కనకుంట్ల శంకర్, బన్సీలాల్, జేరిపోతుల జనార్ధన్, పిట్ల మల్లేశం, కర్నాల చంద్రం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



మర్కుక్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



సిద్దిపేటలో బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న పిఆర్‌టియు నాయకులు

# బాబు జగ్జీవన్‌రాంకు ఘన నివాళులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బిజెఆర్‌చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పార్టీశ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంప మహేందర్ రావు, ఎండిఇమామ్(అత్తు), డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ, కలిమొద్దీన్, బిక్షపతి, మహేందర్, ముస్తాక్ మున్నా, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్‌టియు ఆధ్వర్యంలో..**

పిఆర్‌టియు అధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధానకార్యదర్శి పంతం వెంకటరాజం, జిల్లా గౌరవాధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనా రెడ్డి, నాయకులు అస లక్ష్మణ్, రవీంద్రకుమార్, భాస్కర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీహరి, రాం చంద్రారెడ్డి, రాజిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**టిఎన్జీవో ఆధ్వర్యంలో..**

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, నాయకులు సురేందర్‌రెడ్డి, సయ్యద్ అశ్వాక్ అహ్మద్, శశిధర్, సత్యనారాయణ, బాలరాజు, రఘురామ కృష్ణ, వర్మ, నగేష్, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణమూర్తి, అరుణ, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటరమణరెడ్డి, సుమన్, రాజు, సాయి, ఉపేందర్, సుజాత పాల్గొన్నారు.

**తొగుటలో...**

మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తొగుట పిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసి రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ రాం రెడ్డి, ఎంపిటిసి స్వామి, కో-అప్షన్ సభ్యులు కలీమొద్దీన్, రమేష్, కర్ణాకర్, శ్రీనివాస్‌గౌడ్, బిక్షపతి, నర్సింలు, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**కోహెడలో...**

మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెల్పుల శంకర్, బీసీసెల్ జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, నాయకులు అవుల మహేందర్, పొన్నాల లక్ష్మణ్, ఎల్లయ్య, లింగారెడ్డి, తిరుపతిగౌడ్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, బిక్షపతి, రవీందర్‌రెడ్డి, అనిల్, లింగాచారి, రాజిరెడ్డి, వీరేశం, చిన్నమహేందర్, మల్లేశం, లక్ష్మీనారాయణ, జైపాల్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

మాజీ ఉప ప్రధాని, దళిత నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల పరిధిలోని పాలమాకుల, రాజగోపాల్‌పేట, నర్మెట, నంగునూర్ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయాకార్యక్రమాల్లో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్, మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ వేణుగోపాల్, నాయకులు తిరుపతి, వేణుచక్రవర్తి, జయపాల్‌రెడ్డి, కుమార్, పరమేశ్వర్, బుచ్చి రాములు, ఐలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ శానగొండ శరత్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. అలాగే బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అయన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్ ధ్యావనపల్లి మంజుల, ఎంపిటిసి గుబిరే శారద, ఎస్ఐ ప్రవీణ్‌రాజ్ పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలోని అయా గ్రామాల్లో బుధవారం దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. మండల పరిధిలోని మాచాపూర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంపిపి కూర మాణిక్యరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కాముని శ్రీనివాస్, కీసర పాపయ్య, గాజుల బాబు, చుంచు జమున ఎల్లయ్య, సురేష్, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజలింగం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ పట్టణంలో...**

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, కోమటి స్వర్ణలత, భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, చిత్తారి పద్మ, దొడ్డి శ్రీనివాస్, బొల్లి కల్పన శ్రీనివాస్, వల్లపు రాజు, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ పాల్గొన్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో....**

పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఎంపిపి లకావత్ మానస సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి, ఎంపివో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ప్రజాసంఘాలు,టిఆర్ఎస్‌వి, యువజనసంఘాల ఆధ్వర్యంలో...**

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో దళిత ప్రజా సంఘాలు, టిఆర్ఎస్‌వి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, దళిత సంఘాల నాయకులు గాదపాక రవీందర్, కొమురయ్య, సంపత్, బత్తుల జగ్జీవన్‌రామ్, బొజ్జ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**దళితులందరికి దళితబంధు వర్తింపచేయాలి..**
**సిపిఐ గడిపె మల్లేష్**

జగ్జీవన్‌రామ్ దళితజాతితోపాటు దేశానికిచేసిన సేవలు మరవలేనివని దళితహక్కుల పోరాటసమితి జిల్లా బాధ్యులు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన దళితులకు దళితబంధు పథకం వర్తింపచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బోనగిరి శంకర్, నెలవేణి స్వప్న, కొమ్ముల శ్రీనివాస్, జేరిపోతుల జనార్ధన్, జనగాం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉపప్రధాని, సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రం మర్కుక్‌లో సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మౌన, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్ భారతమ్మ, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ కటకం ప్రవీణ్‌చారి, నాయకులు బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

## ముదిరాజ్ సంఘం మల్లుపల్లి అధ్యక్షుడిగా బచ్చలి లింగం

**మిరుదొడ్డి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మల్లుపల్లి ముదిరాజ్ సంఘం కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బచ్చలి లింగం, ఉపాధ్యక్షులుగా మంతూరి ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పోగాకు ఎల్లం, కోశాధికారిగా మంతూరి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బచ్చలి లింగం మాట్లాడుతూ సంఘం పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ముదిరాజ్ సంఘాన్ని చైతన్యం చేసి ఏకతాటికిపైకి తేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు మ్యాకల నాగరాజు, మత్స్యశాఖ అధ ్యక్షులు తిప్పరబోయిన శివయ్యను నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరిచారు.

## సిఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**అక్కన్నపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండలంలోని గిరిజన తండాలకు బిటి రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని కేశ్‌నాయక్‌తండా గ్రామంలో సర్పంచ్ బానోతు రవిందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి గిరిజన సంక్షేమానికి పెద్ద పీటవేస్తుందని, అభివృద్ధికి నోచుకోని తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడంతో పాటు తండాలకు బీటి రోడ్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అంతేకాకుండా హుస్నాబాద్‌లో 1కోటి రూపాయలతో నిర్మిస్తున్న గిరిజన భవన్‌కు అధనంగా మరో రెండు కోట్లు కేటాయించడం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్‌నాయక్, వార్డు సభ్యులు రమేష్‌నాయక్, కిషన్, రవి, ప్రమీల, భారతి, స్వరూప, వీరమ్మ, మాజీ ఎంపిటిసి సమ్మయ్య గిరిజన సంఘాల నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ యువకుడి మృతి

**మిరుదొడ్డి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్సపొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాసులాబాద్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన బొంపల్లి శ్రీకరరావు(17) సోమవారం కాసులాబాద్ నుంచి హబ్సీపూర్ వైపు బైక్‌పై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో గల అటవి ప్రాంతంలో హఠాత్తుగా అడవి పంది బైక్‌ను ఢీ కొట్టడంతో శ్రీకరరావు కిందపడి తీవ్ర గాయాలకు గురయ్యారని తెలిపారు. చికిత్స నిమిత్తం హైదారాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 13న మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

**నంగునూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఈనెల 13న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వేణుగోపాల్ తెలిపారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం కింద 2022-23 సంవత్సరానికిగానూ అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ మైనార్టీ యువతీ, యువకులకు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఎస్‌బిఐ(ఎడిబి), యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకు మేనజర్లు తప్పకుండా హాజరు కావాలన్నారు.

### సిఎం దత్తత గ్రామం

## ఎర్రవల్లిలో బలగం సినిమా ప్రదర్శన

**మర్కుక్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):**

ప్రతి కుటుంబం కలిసిమెలసి ఉండాలనే ఉద్దేశ్యంతో చిత్రించిన కుటుంబ కథా చిత్రం బలగం సినిమాను సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ భాగ్యబిక్షపతి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యబిక్షపతి మాట్లాడుతూ కుటుంబ అంటే బంధు బలగంతో ఆనందంగా ఉండాల్సినది పోయి నేడు విడివిడిగా ఉంటూ ఎవరికి వారే బ్రతుకుతున్నారని, బంధు బలగం ఏకమైతే ఉండే ఆనందాన్ని బలగం సినిమా ద్వారా చూపించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చిత్రించిన బలగం సినిమా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో ప్రదర్శించిన బలగం సినిమాను చిన్నపెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వీక్షించి భావోద్వేగానికి గురికాగా కొందరు తమ కుటుంబసభ్యులను గుర్తుచేసుకున్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



రాయపోల్‌లో అరెస్టయిన బిజెపి నాయకులు

**రాయపోల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆ పార్టీ మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్ అన్నారు. బండి సంజయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేయకుండా పోలీసులు ముందస్తుగా ఆ పార్టీ నేతలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కేసిఆర్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్న బండి సంజయ్‌ని చూసి భయపడి అరెస్టు చేశారన్నారు. అలాగే బండి సంజయ్‌ని ఎందుకు అరెస్టు చేశారో తెలుసుకోవడానికి వెళ్లిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే అని అన్నారు.

అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను ఆప లేరుఅని, రాక్షస పాలనను అంతమొందించే వరకు పోరా టం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజాగౌడ్, కోశాధికారి సుఖేందర్‌రెడ్డి, నాయకులు నర్సింలు, మహేష్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి అవినీతి రాజ్యమేలుతోందని రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా ఆందోళన చేపట్టనున్న నేపథ్యంలో శ్రీరామ్‌చక్రవర్తితో పాటు ఆ పార్టీ కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, పట్టణ అధ్యక్షుడు బత్తుల శ ంకర్‌బాబులను ఎస్ఐ తోట మహేష్ ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

**హుస్నాబాద్ రూరల్‌లో...**

పందిల్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో బండి సంజయ్, బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, బత్తుల శంకర్‌బాబును అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట టూ హన్మకొండ ప్రధాన రహదారిపై ఆ పార్టీ నాయకులు బైటాయించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాదబోయిన వేణుయాదవ్, నాయకులు కందుకూరి సతీష్, రవి, భూక్య సంపత్‌నాయక్, భూక్య సంపత్ పాల్గొన్నారు.

**బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలి...**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని పోలీసులు వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి డిమాండ్ చేశారు. బుధవారం బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని పిలుపునివ్వడంతో ఎస్ఐ తాండ్ర వివేక్ వీరాచారితో పాటు కర్ణకంటి నరేష్‌లను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు భూక్య సుధాకర్, కృష్ణ, రవీందర్, చెరుకు సంపత్, గణేష్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కొయ్యడ కార్తీక్, కళ్యాణ్, అనీల్, అరవింద్ పాల్గొన్నారు.

**బిజెవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై పోలీసులు తప్పుడు ఆరోపనలు చేసి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బుదవారం అక్కన్నపేటలో బిజెవైఎం మండల అధ్యక్షుడు కొయ్యడ కార్తీక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, గణేష్, అరవింద్, రైనానాయక్, హరీష్, రమేష్, గుగులోతు రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్‌ని అరెస్టు చేయడం సరికాదు**

**కొమురవెల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కొమురవెల్లిలో బుధవారం బిజెపి నాయకులు గనబోయిన శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జనగామ అసెంబ్లీ కో-కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ని ఎలాంటి కేసు, వారెంట్ లేకుండా ఇంట్లోకి చొరబడి అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపలేరన్నారు. బేషరతుగా సంజయ్‌ను, కార్యకర్తలను, నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, బాబు, మల్లేశం, కనకయ్య, తిరుపతిగౌడ్, శివ, హరికృష్ణ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



కొమరవెల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మును దహనం చేస్తున్న బిజెపి నాయకులు



హుస్నాబాద్‌లో బొమ్మ శ్రీరామ్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు




అక్కన్నపేటలో అరెస్ట్ అయిన బిజెపి నాయకులు

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట గ్రామ శివారులో సర్వీసు రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు పుల్కల్ ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివంపేట గ్రామ శివారు లోని ఫై ఓవర్ వద్ద ఓ వ్యక్తి పడిపోయిఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసుకు సమాచారం అందించారని, సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా పడిపోయిన ఉన్న వ్యక్తి మృతి చెందిఉన్నట్లు పేర్కొన్నారు. మృతుడి వయసు 50 నుంచి 55 సంవత్సరాల వయసు ఉంటుందని, మృతుడి వంటిపై తెలుపు రంగు చొక్కా, నలుపు రంగు గీతల ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే జోగిపేట సీఐ 8712656723, పుల్కల్ ఎస్ఐ 8712656754లకు సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

## ముగ్గురు వైరు దొంగలపై కేసు నమోదు



దొంగలను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ కాశీనాథ్

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధి లోని గుడుపల్లి ఆటవీ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వైర్‌ను కాల్చేసి కాపర్‌వైరును తీసుకుంటున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామానికి చెందిన (ప్రస్తుత నివాసం హైద్రాబాద్‌లోని ముషీరాబాద్), యండి యూసుఫ్, యండి ఆసీఫ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వైరును తరలిస్తున్న అశోక్ లీలాండ్ (టిఎస్ 09యుడి3661) లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో వైర్లను కాల్చుతూ వాతావరణాన్ని కాలుష్యమయం చేస్తున్నట్లు అటవీ శాఖ బీట్ అధికారి సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## నేడు మండలానికి మంత్రి హరీష్‌రావు రాక

**ఝరాసంగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మండలంలోని ఎల్గోయి గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌లతో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు

**పటాన్‌చెరు, ఏప్రిల్5 ప్రభాతవార్త:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారంటూ నిరసిస్తూ జిన్నారం మండల కేంద్రంలో మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టబొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, మొన్న గ్రూప్-1, నేడు పదవ తరగతి పరీక్షా పత్రాల లీకేజీలు ప్రభుత్వానికే సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడు తుందన్న ఉద్దేశంతోనే బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజిరెడ్డి, ప్రతా ప్‌రెడ్డి, నర్సింగరావు, జగన్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో..**

**కొండాపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కొండాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ప్రవీణ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యమ్మ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్రాది ఎల్లయ్య, రాష్ట్ర నాయకులు గొల్ల మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సందీప్‌గౌడ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శివ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మహనీయుల చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

**- జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి**

**సంగారెడ్డి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**
మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వారి స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు అన్నారు. బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని పట్టణంలోని ఆయన విగ్రహానికి వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట రోడ్డులో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు అందాలని, ఆ దిశగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారన్నారు. ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని వారు పిలుపు నిచ్చారు. జగ్జీవన్‌రామ్ గొప్ప ప్రజ్ఞాశాలి, అణగారిన వర్గాల గొంతుక న్నారు. వారు చెప్పిన సూక్తులు మననం చేసుకుంటూ వారి బాటలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, టిఎస్ఎస్ కళాకా రుల కళాజాత కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సంద ర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సా హక బహు మతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎమ్మెల్యే



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిపిసిసి నేత నరోత్తం



పుల్కల్‌లో జగ్జీవన్‌రావ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



చౌటకూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్



బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

# బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

## ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, ఏప్రిల్5 ప్రభాతవార్త:** దార్శనికుడు, దేశంలో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని ఆయక కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సంగ్రామంతో పాటు, అదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా నరపజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూల్ కులాలు, అణగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటి తరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుల అప్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో..**

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ పట్టణం, పస్తాపూర్ పోలీసు ఠాణా ముందు గల విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాబుజగ్జీవన్‌రావు దేశానికి అందించిన సేవలను ఎమ్మెల్యే మాణిక్‌రావు కొనియాడారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుఉమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామ కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్, బంగారి సురేష్, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణెమ్మ, మమిళా నాయకురాలు శీలా రమేష్, మాజీ కౌన్సిలర్‌లు బండి మోహన్, జైరాజ్, అరుంధతి సంఘం నాయకులు రాం చందర్, వరాలు, మిథున్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో, ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కల్బేమల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహిపాల్, ఉప సర్పంచ్ అశోక్‌పాటిల్, నాయకులు శంకర్, మారుతి పాటిల్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కల్బేమల్ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో..**

**చౌటకూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** చౌటకూరులో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురష్కరించుకుని విగ్రహానికి తహసీల్దార్ కిష్టయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాబు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

**పుల్కల్‌లో..**

**పుల్కల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజీవన్‌రావు జయంతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జగజీవన్‌రావు చిత్ర పటానికి, విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్ఐ నాగరాజు, యాదగిరి, నాయకులు కరుణాకర్, శ్రీనివాస్, అశోక్, పాండు, ప్రభాకర్ పాల్గొన్నారు.

**కంగ్టిలో..**

**కంగ్టి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలో బుధవారం భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. శంకర్, లక్ష్మణ్, విజయ్‌కుమార్, దేవదాస్, నాగప్ప, నరేష్, స్వామి దాస్, బాబు, రాజుసాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో..**

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడు కలను బుధవారం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంతో పాటు పట్టణ శివారులోని పస్తాపూర్‌లో గల జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. టిపిసిసి నేత వై నరోత్తం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో కోహీర్ మండల జడ్పీటిసి సభ్యులు రాందాస్, నాయకులు, ప్రజాప్రతినిధులు సయ్యద్ మసూద్ హుస్సేన్, మల్లన్న పాటిల్, పి నాగిశెట్టి, మహ్మద్ యూసుఫ్, రాజు, షరీఫ్, నరేష్, శ్రీకాంత్, రామచందర్, అమిన్, చెంగల్ జైపాల్, పాండు, రాజ్‌కుమార్, అమర్‌నాథ్, ధన్‌రాజ్, వినయ్, శేఖర్, పద్మారావు, నాని, చిన్న తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

బాబు జగ్జీవన్‌రావు 116వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, ఝరాసంగం మండల జడ్పీటిసి సభ్యులు వినీలా నరేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు గోపాల్, నాయకులు సతీస్, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

**ఝరాసంగంలో..**

**ఝరాసంగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయితీ భవనాల్లో భారత మాజీ ఉప రాష్ట్ర పతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, బిఆర్ఎస్ అధ్యక్షులు రాయికోటి నర్సింలు, కో-ఆర్డినేటర్ చింతలు గట్టు శివరాజ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింలు పాటిల్, సర్పంచ్‌లు, నాయకులు బస్వరాజ్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్ పాటిల్, కిషన్, లక్ష్మి రాజ్‌కుమార్, ఎజాజ్‌బాబ, డాక్టర్ జాన్ శ్రీకాంత్, ప్రకాష్, రమేష్, జగన్, చిరంజీఇ, సంజీవ్, మేథరి శామ్యూల్, ప్రధానోపాధ్యాయులు అమృత్, పాండు ముదిరాజ్, మాణిక్యం, శివశంకర్, వై నగేష్, ఎం విష్ణు, ఉల్లాస్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో..**

**అల్లాదుర్గం, ఏప్రిల్5 ప్రభాతవార్త:** డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని చేవెళ్ల, బహిరన్‌దిబ్బ, ముస్లాపూర్ తదితర గ్రామాల్లో జరుపుకున్నారు. ముస్లాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే చేవెళ్ల గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జెడ్పీటీసీ డి. సౌందర్య, సర్పంచి లక్ష్మి, టెలికాం అడ్వైజర్ డి. కాశీనాథ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. నర్సింలులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సౌందర్య, టెలికాం అడ్వైజర్ డి. కాశీనాథ్‌లు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. నర్సింలులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ భారత దేశ ఉప ప్రధానిగా ఉండి నిమ్న జాతుల కోసం అనేక చట్టాలను పార్లమెంట్‌లో అమలు చేయడంలో ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే బహిరన్‌దిబ్బ గ్రామంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోర్మోని ప్రభు, దుర్గేష్, సాయిలు, నర్సింహారెడ్డి, పోతిరెడ్డి, పల్లె లక్ష్మయ్య, గట్టుకింద శివచందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆరేపల్లిలో ..**

**పాపన్నపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆరేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రావు చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ శ్రీనాథ్‌రావు పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. జగ్జీవన్‌రావు దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకుంటున్న ఆరేపల్లి సర్పంచ్ దృశ్యం



మాజీ ఉప ప్రధాన మంత్రి జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న సర్పంచ్



ఎంపిపిలో జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదు



అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు



పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథ సారథి బండి సంజయ్ అరెస్టుతో పార్టీ నాయకులు ఎలాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించకుండా సీఐ తోట భూపతి, చిరా గ్‌పల్లి ఎస్ఐఎం కాశీనాథ్‌లు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు రామచందర్ రాజనర్సింహా, జిల్లా కార్యదర్శి నౌబాద్ జగన్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, విజేందర్‌రెడ్డి, సురేష్, శ్రీకాంత్, వెంకట్, ప్రభు, ఆంజనేయులు, అశోక్, సోమ అనిల్, రాఘవేందర్ నాయక్, బండి వెంకట్, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కన్నా జగదీశ్వర్, రాజు స్వామి తదితరులు ఉన్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసించిన బిజెపి నాయకులను హద్నూర్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలిం చారు. హద్నూర్ ఎస్ వినయ్‌కుమార్ మండల మాజీ అధ్యక్షులు ఈదుపల్లి ఈరణ్ణ, మండల బిజెపి అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు ధన్‌రాజన, సచిన్ తదతరులు ఉన్నారు.

**పటాన్‌చెరులో..**

**పటాన్‌చెరు, ఏప్రిల్5 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడంపై నిరసనగా బొల్లారం మున్సిపాలిటీలోని గాంధీ విగ్రహం దగ్గర బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొల్లారం పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ నిరసన తెలుపుతున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని, రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్‌కు ప్రజలు బుద్ది చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టి. సాయికిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు టి. రవీందర్‌రెడ్డి, కె. లక్ష్మణ్‌స్వామి, ఉదయ్ కిరణ్, రోజా, శ్రీను, రోహిత్‌సింగ్, మోహన్‌రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో ..**

**అల్లాదుర్గ,ం ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**
మండలంలోని అల్లాదుర్గం, గడి పెద్దాపూర్ గ్రామాలలో బండి సంజయ్‌ను అరెస్ట్ చేసినందుకు బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు బాలరాములు మాట్లాడుతూ బండి సంజయ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం అల్లాదు ర్గం పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బాలరాములు మాట్లాడుతూ ఇట్టి అక్రమ అరెస్టులను మండల శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన, ఇది ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా, రజాకారుల నియంతృత్వ పాలనలో ఉన్నామా అంటూ అసహనం వ్యక్తం చేశారు. దీనికి పూర్తి బాధ్యత సీఎం కేసీఆర్‌యే వహించాలని, అన్ని పేపర్లను వారే లేకేజీ చేసి కావాలని బీజేపీ నాయకులపై నిందలు మోపడం సరైంది కాదన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెం టనే బేషరతుగా బండి సంజయ్‌ను విడుదల చేయా లని, లేనిపక్షంలో ఎక్కడిక్కడ ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ఇందిరా, రవి, కంచరి బ్ర హ్మం, గడిపెద్దాపూర్ గ్రామాధ్యక్షులు సాయిలుగౌడ్, ఉపాధ్యక్షులు మారుతి, మండల ఉపాధ్యక్షులు సదా నందం గౌడ్, సీహెచ్. ఆంజనేయులు, శ్రీకాంత్, మానిక్ నాయక్, సూర్యకుమార్ పాల్గొన్నారు.





బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసుల దృశ్యం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

## బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యం

**ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి**

**కంది, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులతో ఆటలాడుకుంటున్న భారతీ జనతా పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కందిలోని ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి కార్యకర్త ద్వారానే 10వ తరగతి పరీక్ష పత్రం కేంద్రం నుంచి బయటకు వచ్చిందని ఆరోపించారు. పేపర్ల లీకేజికి సూత్ర దారి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ అని దుయ్యబట్టారు. తాము తప్పు చేసి ఆ తప్పులను బిఆర్ఎస్ నాయకులపై, ప్రభుత్వంపై నెట్టే యత్నం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి తమ రాష్ట్రంలో సైతం మీకే అవకాశం ఇస్తామని చెబుతుండటాన్ని బిజెపి ఓర్వలేక పనికి మాలిన, నీతిమాలిన చర్యలకు కుట్ర పన్నడం తగదని హెచ్చరించారు. వచ్చే శాసన, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు బిజెపికి తగు గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు చింత ప్రభాకర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సదాశివపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ బెవరేజ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఎన్‌జిఓ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవి ప్రసాద్ జన్మదినాన్ని పురష్కరించుకుని బుధవారం సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు నాగేష్, ఉమ్మడి మెదక్ జిల్లా టిఎన్‌జిఓ నాయకులు శ్రీనివాస్‌రెడ్డిలు దేవి ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవి ప్రసాద్‌కు శాలువా, పూలమాలలతో సన్మానించి నోటిని తీపి చేసి బర్త్‌డే విషెష్ తెలిపారు.